www.quicktodaynews.com

# క్విక్ టుడే

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

www.quicktodaynews.com క్విక్ టుడే తెలుగు దినపత్రిక

22 బుధవారం 2024

## రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో

# గెలిపించండి

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్

### నల్లగొండలో పట్టభద్రుల సమావేశం ఏర్పాటు



నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 20.( క్విక్ టుడే ) : నల్లగొండ – ఖమ్మం – వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భా%ట%గంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మద్దతుగా నల్గొండలో పట్టభద్రులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని ప్రసంగించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మట్లాడుతూ..ఎన్నికల సమయంలో క్వింటాల్ కు వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామన్నారు. కానీ ఇప్పుడు సన్న బియ్యానికి మాత్రమే ఇస్తామంటూ మంత్రులు, కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాయి నొక్కులు నొక్కుతోంది అన్నారు. దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వమని...సన్న వడ్లకు మాత్రమే ఇస్తామంటున్న సన్నాసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే తప్పకుండా మీరు తీర్పును ఇవ్వాలెఅన్నారు. 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చారుఅన్నారు. కానీ ఇప్పుడు ఆరు గ్యారంటీల్లో 5 అమలు చేశామని మిగతావేవీ అవసరం లేదన్నట్టుగా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారుఅన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన వాళ్లకు ఓటేద్దామా? పదేళ్ల పాటు నిజాయితీ గా పనిచేసిన కేసీఆర్ గారి అభ్యర్థికి ఓటు వేద్దామా?అన్నారు. 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ అన్నారు. వాటి ఊసేలేదుఅన్నారు. కానీ సిగ్గు లేకుండా 30 వేల ఉద్యోగాలు ఇచ్చినా అని రేవంత్ రెడ్డి చెబుతున్నాడుఅన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చిన అని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడుఅన్నారు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండానే 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన అని మనల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాడుఅన్నారు. మెగా డీఎస్సీ అన్నారు. ఎంట్రన్స్ పరీక్షకు ఫీజే పెట్టం అన్నారు. కానీ ఇప్పుడు టెట్ పరీక్ష కోసం ఐదు రెట్లు ఫీజు పెంచి రూ. 2 వేలు వసూలు చేస్తున్నారుఅన్నారు.



గెలిచే వరకు ఒక మాట. గెలిచిన తర్వాత మరొక మాట. ఇలాంటి ప్రభుత్వాన్ని ఓడించాలి అన్నారు. ఈ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేలా నిలదీయాలంటే ప్రశ్నించే వ్యక్తులు కావాలె అన్నారు. నిరుద్యోగులు, పెద్దమనుషులు ఇలా ప్రతి వర్గాన్ని మోసం చేసిన ప్రభుత్వం ఇది అన్నారు. ఐదు నెలల్లోనే ఐదేళ్ల అపఖ్యాతి మూటగట్టుకున్న ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపించి అందరినీ మోసం చేసిన ప్రభుత్వానికి మళ్లీ ఓటు వేద్దామా? ఆలోచించండి అన్నారు.



### గర్భిణీ స్త్రీలకు టిపా స్కానింగ్

## మిషన్ ఏర్పాటు చేయాలి

**ఆసుపత్రి డివైసిఎంఓ కు వినతి పత్రం అందజేసిన టి బి జి కె యస్ నాయకులు**



పినపాక మే 21, క్విక్ టు డే న్యూస్ : సింగరేణి ఏరియాలో అత్యంత కీలకమైన టిఫా స్కానింగ్ మిషన్ ను సింగరేణి ఏరియా ఆసుపత్రి లో ఏర్పాటు చేయాలని కోరుతూ మణుగూరు టి బి జి కె యస్ నాయకులు నాగెల్లి మంగళవారం నాడు ఏరియా డి వై సి యం ఓ ఇన్ చార్జి డాక్టర్ శేషగిరి రావు కి మంగళవారం వినతి పత్రాన్ని అందజేసినట్లు ఒక ప్రకటన తెలిపారు. యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను ఎప్పటికప్పుడు సాధిస్తూ ఏరియా కీర్తి ప్రతిష్టలను నలుమూలల చాటుతున్న మణుగూరు ఏరియా కార్మికులకు ఆసుపత్రి నందు టిఫా స్కానింగ్ మిషన్ సౌకర్యం లేకపోవడం అత్యంత బాధాకరమైన అంశం అని తెలిపారు. ఏరియాలో ఉన్న మొత్తం కార్మికులలో ఎక్కువ సంఖ్యలో యువ కార్మికులే ఉండటం కొత్తగా వివాహమైన కార్మికుల కుటుంబాలకు సంతాన ప్రాప్తి కలగడంతో పుట్టబోయే శిశువు ఎదుగుదల ఎలా ఉందో తెలుసుకోవడానికి తీసే టిఫా స్కానింగ్ ఆసుపత్రి లో లేకపోవడంతో వైద్యులు ఆ స్కానింగ్ కోసం కొత్తగూడెం సింగరేణి ఏరియా ఆసుపత్రికి పంపడం వల్ల గర్భం దాల్చిన స్త్రీలు దూర ప్రయాణం చేయడానికి అనేక అవస్థలు పడుతుండడంతోపాటు కార్మికులు డ్యూటీలు వదలి స్కానింగ్ కోసం కొత్తగూడెం తీసుకు వెళ్ళవలసి వస్తుండడంతో కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని వారు తెలిపారు..స్కానింగ్ పరీక్షల కోసం గర్భిణీ స్త్రీలకు అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయకపోవడంతో ఆర్ టి సి ప్రయాణం ద్వారా స్కానింగ్ కు కొత్తగూడెం వెళ్లవలసి వస్తుందని. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడంతో బస్సుల రద్దీ విపరీతంగా పెరగడం కూర్చోవడానికి కనీసం సీట్లు కూడా సరిగా దొరకకపోవడంతో స్కానింగ్ కోసం వెళ్లే గర్భిణీ స్త్రీలు నిలబడి ప్రయాణం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా టి బి జి కె యస్ ఇన్ చార్జి నాయకులు నాగెల్లి,నాయకులు రామ చారి, బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, గుగులోత్ రమేష్, ఇజ్రాయిల్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలపై పోరాడే

# వ్యక్తి తీన్మార్ మల్లన్న

- ఆయనను గెలిపించి చట్టసభకు పంపుదాం
- ఓటు అడిగే హక్కును కోల్పోయిన బీజేపీ బీఆర్ఎస్
- పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 21(క్విక్ టుడే): జర్నలిస్టు వృత్తిని ఆయుదంగా చేసుకొని ప్రజావ్యతిరేక పాలకులను నిలదీస్తున్న తీన్మార్ మల్లన్న ప్రజాగొంతుక అని ఈ గొంతుకను చట్టసభకు పంపితే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టభద్రుల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం క్లబ్బులో మంగళవారం ఏర్పాటు చేసిన మిత్రపక్షాలు పట్టభద్రుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. రెండుకోట్ల ఉద్యోగాల హామీతో బిజెపి, రెండు లక్షల ఉద్యోగాల హామీతో బిఆర్ఎస్ నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఆ పార్టీ నుంచి పోటీచేస్తున్న అభ్యర్థికి ఓటుఅడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. రెండు కోట్ల ఉద్యోగాల హామీని అమలు చేయకపోగా కోటి మందిని ఉద్యోగాల నుంచి తొలగించి రోడ్డుపాలు చేసిన బీజేపీకి బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించి చట్టసభలకు పంపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, సిపిఐ నాయకులు ఎస్కే షాబీర్ పాషా, సిపిఎం నాయకులు అన్నవరపు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

### తనిఖీ చేసిన సురేంద్రమోహన్



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 21(క్విక్ టుడే): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో గల ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం 20 శాతం గా ఉన్నట్లు గుర్తించి తదుపరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చినటువంటి ధాన్యం యొక్క నిర్ణీత తేమశాతం (17) వచ్చేవరకు ఆరబెట్టుకోవాలని రైతులకు సూచనలను ఇచ్చారు. కొనుగోలు కేంద్రంలో గల ధాన్యాన్ని అకాల వర్షాలకి తడవకుండా టార్పానులతో కప్పి ఉంచాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో సంబందిత మిల్లులకు తరలించాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. అనంతరం సుజాతనగర్ లో గల శ్రీ దుర్గా పారాబోయిల్డ్ రైస్ మిల్లును సందర్శించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకొని సకాలంలో సి.ఎం.ఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఓ విద్యాచందన, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మేనేజర్ పౌరసరఫరాల కార్పొరేషన్ త్రినాధ్ బాబు, జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా సహకార అధికారి ఖుర్షీద్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ

# 33వ వర్ధంతి



పినపాక, మే 21, క్విక్ టుడే న్యూస్ : మణుగూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఎండి షబానా ఆధ్వర్యంలో మాజీ భారత ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు గురజాల గోపి ముఖ్యఅతిథిగా పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, అవి మరువలేనివని పేర్కొన్నారు.దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగమించేందుకు రాజీవ్ గాంధీ కీలక నిర్ణయాలను ఎన్నో తీసుకున్నారన్నారు.అతి చిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశానికి సేవలు అందించి ప్రజల హృదయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. నేడు భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగమించింది అంటే దానికి రాజీవ్ గాంధీ సేవలే నిదర్శనం అని, రాజకీయాల్లో కూడా ఎంతో విలువలు పాటించేవారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పునెం సరోజ, కోరి శ్యామల, దేరంగుల సుజాత, బానోత్ సక్రి, జమ్ముల రేణుక, జెర్రిపోతుల సుజాత, బానోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

### పోలీసులు తమ ఆరోగ్యం పట్ల

# శ్రద్ధ వహించాలి

### కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 21(క్విక్ టుడే): కొమరారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వరస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన కానిస్టేబుల్ వీరన్న కుటుంబానికి మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో చెక్కు రూపంలో నాలుగు లక్షల రూపాయల నగదును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం తరఫున మరణించిన పోలీసుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, సభ్యులు సుధాకర్ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి, జూనియర్ అసిస్టెంట్ మధు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టేందుకు

# ప్రత్యేక నిఘా

### నకిలీ విత్తనాలను విక్రయిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 21(క్విక్ టుడే): నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా పెట్టడమే కాకుండా నకిలీ విత్తనాలను విక్రయిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో హెచ్చరించారు. అమాయక రైతులను మోసం చేస్తూ అక్రమార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారని తెలిపారు. కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం ద్వారా సరైన దిగుబడి రాక రైతులు పెద్ద సంఖ్యలో నష్టపోతున్నారని వివరించారు. రైతులు నకిలీ విత్తనాల ముఠాల బారిన పడకుండా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయాధికారులతో కలిసి సమన్వయం పాటిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని విత్తన దుకాణాలలో తనిఖీలు చేపట్టే విధంగా పోలీసు అధికారులకు ఆదేశాలను జారీ చేయడం జరిగిందని తెలియజేశారు. రైతులకు మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా చేసి నకిలీ కల్తీ విత్తనాలను సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వారిని అరికట్టడంలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని విత్తనాలు దుకాణాల యజమానులకు పలు సూచనలు చేయడం జరుగుతుందని తెలిపారు. నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లైసెన్స్ లు లేకుండా దుకాణాలను నడిపినా రికార్డులను సరైన పద్ధతిలో మెయింటైన్ చేయకపోయినా నకిలీ విత్తనాలను విక్రయించినా యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశాల జారీ చేయడం జరిగిందని తెలియజేసారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నకిలీ విత్తనాలు ఇతర ప్రాంతాల నుండి జిల్లాకు రవాణా కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడం మొబైల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడంతోపాటు నకిలీ కల్తీ విత్తనాల అక్రమ రవాణాను సరఫరాను అరికట్టడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో

# సదుపాయాలు భేష్

### భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 21(క్విక్ టుడే):వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి పట్టపద్రుల ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం శ్రీరామచంద్ర సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 55 పోలింగ్ కేంద్రాలకు గాను మొత్తం 312 మంది ఎన్నికల సిబ్బందిని కేటాయించామని దానిలో పిఓలు 76, ఏపీవోలు 76 ఓపిఓలు 160 మంది ఉన్నారని తెలిపారు. ఈనెల 26న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ 27న రిసెప్షన్ సెంటర్ ఇక్కడే ఉంటుందని ఆమె తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి వైద్య శిబిరం అల్పాహారం భోజన వసతి షామియానాలు ఇతర వస్తువులు ఏర్పాటు చేయాలని ఎలాంటి లోటుపాట్లు గందరగోళానికి తావు లేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కగా అందించాలని చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా లేదా అన్నది సరి చూసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసులు సిబ్బందిని తరలించేందుకు వాహనాలను సిద్ధం చేయాలని సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులకు సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, తాసిల్దార్ పుల్లయ్య, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ రంగప్రసాద్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నెలాఖరు లోగా ధాన్యం కొనుగోలు

# ప్రక్రియను పూర్తి చేయాలి

### జిల్లా ప్రత్యేక అధికారి సురేందర్ మోహన్




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 21(క్విక్ టుడే): నెలాఖరులోగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిచేయాలని జిల్లా ప్రత్యేక అధికారి సురేందర్ మోహన్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక అల జిల్లాలో 136 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. 1,33 000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని జిల్లాలో ఇప్పటివరకు 1,24,000 మెట్రిక్ టన్నుల ధాన్యమును 2081 రైతుల వద్ద నుండి కొనుగోలు చేశామని దీనికిగాను 24 కోట్లు రైతులకు జమ చేశామని జిల్లా ప్రత్యేక అధికారి కు వివరించారు. ఈ సందర్భంగా సురేంద్రమోహన్ మాట్లాడుతూ ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెలాఖరులోగా మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారులను సూచించారు. ధాన్యంలో తేమ శాతం ఉన్నప్పటికీ కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం డెలివరీకి సంబంధించిన వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్డిఓ విద్యాచందన, జిల్లా సివిల్ సప్లై అధికారి రుక్మిణి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఆర్డీవో కిషన్ రావు, తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్, డీఎం సివిల్ సప్లై త్రినాథ్ బాబు, జీసీసీ డివిజనల్ మేనేజర్ విజయ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వైయస్సార్సీపిదే మళ్లీ విజయం

### నాయకులారా విజయోత్సవాలకు సిద్ధం కండి

### రాజకీయ వ్యూహ కర్త చుంచు కుమార్ ( సీకే )సంచలనం వ్యాఖ్యలు

అమరావతి : ఏపీ ఎన్నికల ఫలితాలపై రాజకీయ వ్యూహకర్త చుంచు కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల ఫలితాల్లో వైసీపీ పార్టీకి మళ్లీ అధికారం వస్తుందని కుండ బద్దలు కొట్టారు. కూటమి చిత్తుచిత్తుగా ఓడిపోబోతోందంటూ ఓ సంచల వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. జగన్ గెలుపు ఖాయం ప్రజల్లో ఆనందం జగన్ గెలుపు ఖరారయ్యిందంటూ ఒక సంచలమైన విషయాన్ని చెప్పారు.వైసిపికి తిరుగులేదు జగనన్నకు కొదవలేదు, బాబు 30 సంవత్సరాల రాజకీయ అనుభవం అటకెక్కిందని రాజకీయ విశ్లేషకులు వ్యూహకర్త చుంచు కుమార్ తెలిపారు. రాజకీయ వ్యూహకర్తగా గత పదేళ్లుగా పనిచేస్తున్నానని, ఎక్కడ ఎవరు గెలుస్తారో, ఎవరి ఓడతారో తనకు పూర్తిగా తెలుసని అన్నారు. అదేవిధంగా ప్రతిపక్షంలో ఉన్న కూటమిపై కూడా ఆయన కామెంట్ చేశారు. జగన్ కౌంటింగ్ రోజు వచ్చే ఫలితాల చూసి బాబు ఇంట్లోనే బందీ అవ్వడం ఖాయమని చుంచు కుమార్ చెప్పారు.



# పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నని గెలిపించాలి

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 20, (క్విక్ టుడే ) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్న గెలిపించాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ మాట్టాడుతూ తీన్మార్ మల్లన్న నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిరంతరం నిలదీశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ కనికరపు రాజన్న, పోతు శంకర్ 3వ వర్ధంతి



చెన్నూర్,మే 21. క్విక్ టుడే న్యూస్: చెన్నూరు మండలం బావురావుపేట శివారు రాజన్న కాలనీలో కామ్రేడ్ కనికరపు రాజన్న,కామ్రేడ్ పోతు శంకర్ మూడవ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.వీరు జన్నారం మండల కేంద్రంలో ఉంటూ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అనేక భూపోరాటాలు,గుడిసెల పోరాటాలు,కార్మిక పోరాటాలు చేసి ప్రజలకు భూములు ఇప్పించి అనేక కాలనీల నిర్మాణంలో కీలక పాత్ర వహించారని అంతేగాక జన్నారంలో భూస్వాముల,ప్రభుత్వ భూముల్లో గుడిసె వేయించి,గుడిసె వాసులకు పట్టాలు ఇప్పిచ్చిన చరిత్ర వారిదని.గుడిసెల ఉద్యమాలు,కార్మిక,కూలి ఉద్యమాలలో 100 పైగా కేసులు,నిరంతరం ప్రజా శ్రేయస్సుకు పనిచేసి,తన జీవిత కాలం మొత్తం ప్రజలకి అంకితం చేసిన నాయకులు కామ్రేడ్ రాజన్న,కామ్రేడ్ శంకర్ అని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేసి మహనీయులు అడుగుజాడల్లో నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాతిపల్లి నాగేష్,ఉమారాణి,సిడం సమ్మక్క, నాగజ్యోతి, యామిని, రమాదేవి, అనసూర్య, మధుకర్, సమ్మయ్, జమున, శ్యామల, ఎలక్క, మంతక్క, సమ్మయ్య, సూర్య మాల, తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి లో ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి




చెన్నూర్, మే 21.క్విక్ టుడే న్యూస్: మందమర్రి పట్టణ కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ గారి 33వ వర్ధంతిని మందమర్రి లో ఘనంగా నిర్వహించడం జరిగింది.మందమర్రి పట్టణ అధ్యక్షుడు ఉపేందర్ గౌడ్, మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ నయీమ్,మాట్లాడుతూ రాజీవ్ గాంధీ గారు దేశంలో రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ ఆధునిక భారతానికి పునాదులు వేసి అణగారిన బతుకులు లో వెలుగులు నింపినా ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారు అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో మందమర్రి పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,చెన్నూరు పీసీసీ సభ్యులు నూకల రమేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సొత్తుకు సుదర్శన్,యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ రేవెల్లి శ్రీకాంత్,నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ వడ్లూరి సునీల్,తదితరులు పాల్గొనడం జరిగింది.

# సంపత్ కు ఆర్థిక సాయం చేసిన తోటి మండల ప్రెసిడెంట్లు

చెన్నూర్, మే 21. క్విక్ టుడే న్యూస్ : ఇటీవల యాక్సిడెంట్ ఐ ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఆపదలో ఉన్న కోటపల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్ సంపత్ కు అండగా మేము సైతం అని ఈ రోజు వారి ఇంటికి లక్ష్మీపూర్ వెళ్లి వారి కుటుంబానికి మనోధైర్యాని కలిపించి ఆర్థిక సహాయం చేసిన తోటి మండల యువజన కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్లు చెన్నూర్ మండల ప్రసిడెంట్ జాడి రాజేందర్, జైపూర్ మండల ప్రసిడెంట్ అసంపెల్లి శ్రీకాంత్, మందమర్రి మండల ప్రసిడెంట్ ఆకుల అంజి, చెన్నూర్ నియోజకవర్గ ప్రసిడెంట్ బుర్ర క్రిష్ణ గౌడ్, మందమర్రి మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి,మరియు తదితరులు పాలుగోన్నారు.

# గుండె పదిలం



ఈ మధ్యకాలంలో వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి గుండె సంబంధిత వ్యాధుల సమస్యలు ఎదురవుతున్నాయి. వయసు పెరిగే కొద్దీ గుండె బలహీనమవుతూ ఉంటుంది ఇందుకు తగిన జాగ్రత్తలు పాటించడం వల్ల కొంత మేర ఉపశమనం కలిగించే అవకాశాలు ఉన్నాయి. జీవనశైలిలో కొన్ని మార్పులు చేసి జాగ్రత్తలు పాటించాలి. గుండె ఆరోగ్యం చాలా ముఖ్యం. కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు. ఇందులో ముఖ్యమైంది శరీరం ఎప్పుడూ హైడ్రేట్‌గా ఉండేలా చూసుకోవాలి. పగలంతా తగినంత మోతాదులో అంటే 7-8 గ్లాసుల నీళ్లు తప్పకుండా తీసుకోవాలి. వాటర్ కంటెంట్ అధికంగా ఉండే పండ్లు తీసుకోవాలి. బయటకు వెళ్లేటప్పుడు కూడా వాటర్ బాటిల్ వెంట పెట్టుకోవాలి. రెండవది ఫిజికల్ ఎక్సర్‌సైజ్ రోజూ తగిన సమయం వ్యాయామం చేయడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జిమ్‌కు వెళ్లి గంటల తరబడి వర్కవుట్స్ చేయాల్సిన అవసరం లేదు. లైట్ వాకింగ్, యోగా చేయవచ్చు. రోజూ డైట్‌లో పౌష్టికాహారం ఉండేట్టు చూసుకోవాలి. గుండె ఆరోగ్యానికి అవసరమయ్యే పోషకాలు తీసుకోవాలి. బ్రేక్‌ఫాస్ట్ మిస్ చేయకూడదు. నువ్వులు, సన్‌ఫ్లవర్ సీడ్స్ తప్పకుండా తీసుకోవాలి. అన్నింటికంటే ముఖ్యమైనది చిరునవ్వు. మనస్సు విప్పి నవ్వడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందంటున్నారు నిపుణులు. ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు నవ్వు మంచి ఎక్సర్సైజ్ విధానం. దీనివల్ల రక్త సరఫరా మెరుగుపడుతుంది. మంచి నిద్ర పడుతుంది మంచి ఆరోగ్యానికి గల కారణం నిద్ర. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ తగినంత నిద్ర తప్పనిసరిగా ఉండాలి. రోజూ రాత్రి వేళ 7-8 గంటలు తప్పకుండా నిద్ర పోవాలి.

**-మమత, క్విక్ టుడే, ప్రతినిధి**

# పట్టభద్రుల ఎన్నికల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన



నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 20. (క్విక్ టుడే ) : వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా ఓటర్లు ఓటు వేసే సందర్భంగా చేయదగినవి ,చేయకూడని అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ -ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన వివరంగా తెలియజేశారు. ఓటర్లు వారు ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా బ్యాలెట్ పేపర్ తో పాటు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన వాయిలెట్ స్కెచ్ పెన్ ను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. ఓటరు ఓటు వేసేందుకు ఎంచుకున్న అభ్యర్థికి ఎదురుగా 1, లేదా 2,లేదా 3, 4 ప్రాధాన్యత క్రమంలో మాత్రమే అంకెల రూపంలో పేర్కొనాల్సి ఉంటుందని తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటు కింద 1 వ అంకెను, ఒక అభ్యర్థి కి ఎదురుగా ఉన్న స్థలంలో మాత్రమే మార్కు చేయవలసి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ, బ్యాలెట్ పేపర్ లో పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3, వంటి అంకెల రూపంలో మాత్రమే ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయాలని వెల్లడించారు. ఓటర్లు ఓటు వేసేటప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా భారతీయ సంఖ్యలైన 1,2,3,లేదా రోమన్ తరహాలో మార్క్ చేయవచ్చని పేర్కొన్నారు. ఒకవేళ ఓటరు నోటాకు ఓటు వేయవలసినట్లయితే బ్యాలెట్ పేపర్ పై 1,2,ప్రాధాన్యతల తర్వాత 3 వ ప్రాధాన్యతా ఓటును నోటాకి ఎదురుగా మార్క్ చేయవచ్చని తెలిపారు. ఓటర్లు ఓటు వేసేటప్పుడు చేయకూడని అంశాలను కలెక్టర్ వివరిస్తూ బ్యాలెట్ పేపర్ పై ఇద్దరు అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు 1 వ సంఖ్య ఇవ్వకూడదని, అలాగే బ్యాలెట్ పేపర్ పై సంతకం చేయడం, లేదా ఇనిషియల్ వేయటం, పేరు, అక్షరాలు వంటివి రాయకూడదని వెల్లడించారు. ఓటరు బ్యాలెట్ పేపర్ పై 1,2,3,4,5 సంఖ్యల రూపంలో మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వాలని, పదాల రూపంలో, వన్, టూ, త్రీ అని రాయకూడదని స్పష్టం చేశారు. అలాగే బ్యాలెట్ పేపర్ పై రైట్ మార్క్ టిక్ చేయడం లేదా ఇంటు మార్కు పెట్టడం వంటివి సైతం చేయకూడదని పేర్కొన్నారు .ఒకే అభ్యర్థికి రెండు ప్రాధాన్యతలు ఇవ్వకూడదని, ఉదాహరణకు ఒకే అభ్యర్థికి 1,2 సంఖ్యలు వేయకూడదని వెల్లడించారు. అంతేకాక బ్యాలెట్ పేపర్ పై అభ్యర్థికి కేటాయించిన స్థలంలో మాత్రమే 1,2,3, అంకెలు వేయాలని, అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులకు వచ్చేలా నంబర్ మార్కు చేయకూడదని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లు వారి ఓటు ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# యువతకు వరం వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం

## సెట్విన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 450 విద్యార్థులకు పరీక్షలు

## పరీక్షలను పరిశీలించిన సెట్విన్ ఎం.డి వేణుగోపాల్ రావు





పీర్జాదిగూడ, క్విక్ టుడే న్యూస్ : తెలంగాణ యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సెట్విన్ సెంటర్ లో వివిధ వృత్తి, విద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొందిన విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలు, వ్రాయు విధానాన్ని సెట్విన్ ఎం.డి వేణుగోపాల్ రావు, మేడిపల్లి సెంటర్ ఇంచార్జ్ వనజ కలిసి పరిశీలించారు. సెట్విన్ శిక్షణ కేంద్రంలో కంప్యూటర్, బ్యూటిషియన్, ఫ్యాషన్ డిసైనింగ్,ఏసీ, ఫ్రిడ్జ్, మొబైల్ రిపేరింగ్, మగ్గం వర్క్స్, జ్యూట్, పేపర్ బ్యాగ్ మొదలైన కోర్సులలో శిక్షణ పొందిన నగరంలోని వివిధ కేంద్రాలలో శిక్షణ పొందిన సుమారు 450 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఇక్కడ సెంటర్ లో పరీక్షలు రాస్తున్నారని వనజ తెలిపారు. 3 రోజుల పాటు జరిగే ఈ పరీక్షల నిర్వహణకు విద్యార్థులకు అవసమైన మౌలిక వసతులు కల్పించామని, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. వచ్చే వారం నుండి కొత్త బ్యాచ్ లకు శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగుతుందని నగరంలోని నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలు ఆసక్తి కలిగిన వారు అవకాశాన్ని వినియోగించుకొని వృత్తివిద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొంది తాము ఎంచుకున్న రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోచించాలన్నారు.